www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 29 | మార్చి | 2026 పేజీలు : 8

## రాజీమార్గమే రాజ మార్గం




-జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్
-జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్

2 లో

# జగమేలే స్వామికి పట్టాభిషేకం

- అంగరంగ వైభవంగా సాగిన వేడుక
- హాజరైన గవర్నర్, స్వామికి పట్టు వస్త్రాలు సమర్పణ
- రామనామ స్మరణతో మార్మోగిన భద్రగిరి





ప్రజాపక్షం/భద్రాచలం : జగమేలే స్వామి, జగదభి రాముని పట్టాభిషేకం ఘనంగా జరిగింది. మిథిలా స్టేడియంలో శనివారం జరిగిన ఈ వేడుకను కనులారా తిలకించిన భక్తులు పులకించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల దంపతులు హాజరైన స్వామి వారికి పట్టువస్త్రాలను అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించారు. శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల ప్రధాన వేడుకైన శ్రీసీతారాముల

మిగతా 2లో..

## దేశంపై యుద్ధ ప్రభావం..
# పెరుగుతున్న ధరలు




ప్రజాపక్షం/ ఖమ్మం : పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారతదేశంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. కార్పొరేట్, ఆయిల్ కంపెనీల కోసమే మోడీ ఆయిల్ ధరలు తగ్గించారని అది సామాన్యులకు ఉపయోగపడదన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో జాగర్లమూడి రంజిత్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ యుద్ధ నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు.

-వ్యవసాయ రంగం పట్ల నిర్లక్ష్య ధోరణి
-సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలు
-సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో బాగం

మిగతా 2లో..

## వెలుగుమట్లలో
# యుద్ధ ప్రాతిపదికన పనులు



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్దిదారులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ మ్యాపు ద్వారా అభివృద్ధి పనులను వివరించారు. కాలనీలో ఇప్పటికే విద్యుత్ స్తంభాల ఏర్పాటు,

-విద్యుత్, తాగునీటి పనులు పూర్తి
-లబ్ధిదారులు ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి
-అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

మిగతా 2లో..

# జగమేలే స్వామికి పట్టాభిషేకం

(మొదటిపేజీ తరువాయి)

కళ్యాణం, పట్టాభిషేకం తదితర మహోత్సవాలకు హాజరైన భక్తజనం పులకించారు. ముందుగా గవర్నర్ ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మిథిలా ప్రాంగణంలో రామయ్య పట్టాభిషేక వేడుక ఎంతో వైభవంగా కన్నులపండువగా శాస్త్రోక్తంగా వేద మంత్రోశ్చరణల నడుమ సాగింది. ఇందులో భాగంగా రామాలయంలోని భద్రుని మండపంలో అర్చకులు స్వామివారి పాదుకలకు అభిషేకం నిర్వహించారు. రాజలాంఛనాలతో పవిత్రపావన గౌతమి నదీ తీరం నుండి దీర్ఘబిందెలతో పుణ్య జలాలను తీసుకొచ్చారు. భాజా భజంత్రీలు, మేళతాళాలు, భక్తుల కోలాట నృత్యాల నడుమ ప్రత్యేక పల్లకీలో సీతారామచంద్ర ప్రభువును ఊరేగింపుగా మిథిలా స్టేడియానికి చేరుకున్నారు. ముందుగానే సిద్ధం చేసిన రాజసింహాసనంపై రాజాధిరాజు రాజా రామచంద్ర ప్రభువుల వారిని ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా విశ్వక్షేణపూజ, ఆరాధన, పుణ్యాహావచనం నిర్వహించారు. స్వామి వారికి పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణాలు ధరింపజేశారు. అనంతరం శ్రీరామ పట్టాభిషేక పారాయణం గావించారు. రుగ్వేదం, యజుర్వేదం, సామ వేదం, అధర్వణ వేద పారాయణాలతో పాటు , విష్ణుపురాణం, భగవత్ శాస్త్రం తదితరత పారాయణాలు గావించారు. పుష్కర నజీజలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ చేశారు. 11 శ్లోకాలను పఠించి స్వామివారికి హారతి పట్టారు. ఈ సందర్భంగా అర్చకులు భక్తులతో పలు స్తోత్రాలను అనుకరింపజేశారు. జై శ్రీరాం, జై శ్రీరాం, రాజారామ్ అంటూ భక్తులు చేసిన రామనామ స్మరణలతో మిథిలా ప్రాంగణం మార్మోగింది. మానవమాత్రులే కాకుండా పంచభూతాలు సైతం రామనామ స్మరణలో తేలియాడినట్లు అంతా భావించారు. పట్టాభిషేకం అనంతరం భక్తులపై అర్చక స్వాములు పుణ్యనదీ జలాలను చల్లారు. రాష్ట్రప్రభుత్వం తరపున భద్రాచలం రామాలయాభివృద్ధిలో భాగంగా తొలివిడత రూ.351 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీరామ నవమి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేసిన విషయాన్ని గవర్నర్‌కు తమ్మల నాగేశ్వరరావు వివరించారు. రాష్ట్ర వ్యవసాయ,సహకార, చేనేత శాఖా మంత్రి తుమ్మల



నాగేశ్వరరావుతో పాటు భద్రాచలం ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్‌పి రోహిత్ రాజ్, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, రామాలయం ఇఓ దామోదర్ రావు, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ పట్టాభిషేక వేడుకలో పాల్పంచుకున్నారు. గవర్నర్ పర్యటన నేపథ్యంలో పోలీస్‌లు భారీ బందోబస్తు నిర్వహించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన వేడుకలైన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకానికి దేశ నలుమూలల నుండి హాజరైన భక్తులు మధుర జ్ఞాపకాలతో, రామనామస్మరణలతో భక్తిపారవశ్యాలతో వారి వారి స్వగ్రామాలకు పయణమయ్యారు.

**గవర్నర్‌కు ఘన స్వాగతం :**

పట్టాభిషేక మహోత్సవానికి హాజరయ్యేందుకు ప్రత్యేక హెలీకాప్టర్‌లో ఐటిసి పిఎస్‌పి ప్రాంగణంలోని హెలీప్యాడ్ వద్దకు చేరుకున్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందించి దుషాలువా కప్పారు. గవర్నర్ హోదాలో ఆయన తొలిసారిగా భద్రాచలం విచ్చేయడంతో రామాలయ విశిష్ఠత, గోదావరి తీరం, రామాయణ ఇతివృత్తాలకు సంబంధించిన విషయాలను తుమ్మల గవర్నర్‌తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకటరావు, కలెక్టర్ అంకిత్, ఎస్‌పి రోహిత్ రాజ్ తదితరులున్నారు.

# వెలుగుమట్లలో యుద్ధ ప్రాతిపదికన పనులు

(మొదటిపేజీ తరువాయి)

వీధి దీపాల పనులు పూర్తయ్యాయని వాటర్ ట్యాంకు నుండి ఇంటింటికి త్రాగునీటి పైపులైన్ అనుసంధానం జరిగిందన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణం, రవాణా సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు రూపొందించినట్లు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల మౌలిక అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి కుటుంబానికి త్రాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. గత పదేళ్ల కాలంలో పేదలు మౌలిక సదుపాయాల కొరతతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. వెలుగుమట్ల కాలనీలో విద్యుత్, త్రాగునీరు, రోడ్లు, కాలువలు, పారిశుధ్య వ్యవస్థ వంటి అన్ని సదుపాయాలు సమగ్రంగా ఏర్పాటు చేసి ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. కాలనీలో స్కూల్, కమ్యూనిటీ హాల్, పార్కు వంటి సామాజిక వసతులను కూడా ఏర్పా టు చేస్తామన్నారు. డ్రైన్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వర్షాకాలం కాలనీలో నీటి నిల్వ సమస్య ఉండకూడదన్నారు. లబ్దిదారులు తమ ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మంత్రి సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ యాకూబ్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్లు జయచందర్, సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజీమార్గమే రాజ మార్గం

**ప్రజాపక్షం/ ఖమ్మం లీగల్ :** రాజీ మార్గమే రాజ మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ జి. రాజగోపాల్ తెలిపారు. రాజీ పడదగ్గ కేసులలో రాజీపడి సత్వర న్యాయం పొందాలని ప్రధాన న్యాయమూర్తి సూచించారు. శనివారం జిల్లా కోర్టులో న్యాయ సేవా సదన్‌లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో రాజీతో ఇరు వర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు సుప్రీం కోర్టు తుది తీర్పుతో సమానమన్నారు. లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలన్నారు. రాజీ మార్గంలో  కక్షిదారులు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకుని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. కేసులను రాజీ చేసుకోవడం ద్వారా అప్పీల్ చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగే సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. గత లోక్ అదాలత్‌లో 8,490 కేసులు పరిష్కారం చేసి తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా ఆరవ స్థానంలో నిలిచిందన్నారు. ఇందులో 63 మోటార్ వాహన ప్రమాదాల కేసులు పరిష్కరించి రూ. 4.28 కోట్లు పరిహారం క్రింద అందించామని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంలో జిల్లా ఇంకా మెరుగైన స్థానం సాధించాలన్నారు. క్రిమినల్ కాంపౌండ్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్కుబౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీపడాలని ప్రదాన న్యాయమూర్తి తెలిపారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బేషజాలకు పోకుండా ఇరు వర్గాల గెలుపు లోక్ అదాలత్‌లో ఉంటుందన్నారు. లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో  మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి, సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవాసదన్ ఇంచార్జి కార్యదర్శి కల్పన, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయాధికారులు , న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంపై యుద్ధ ప్రభావం..

# పెరుగుతున్న ధరలు

(మొదటిపేజీ తరువాయి)

ట్రంప్ ముందు నోరు మెదపలేని స్థితిలో మోడీ ఉన్నారని ఆయన చెప్పింది చేయటమే ప్రధానిగా మోడీ పనిగా మారిందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత దేశంలో అన్ని వస్తువుల ధరలు విపరితంగా పెరగనున్నాయని బిజెపి గెలుపు కోసం ధరల పెరుగుదలను ప్రస్తుతానికి నిలువరించారన్నారు. మోడి, ట్రంప్ ల మధ్య కుదిరిన వ్యవసాయ రంగానికి సంబంధించిన ఒప్పందాలు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయని హేమంతరావు తెలిపారు. విదేశీ దిగుమతులపై సుంకాన్ని రద్దు చేయటం, ఎగుమతులపై 2.5 నుండి 36 శాతానికి పెంచటం వలనా దేశీయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభ్యం కావటం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగం పట్ల తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నాయని హేమంతరావు ఆరోపించారు. భరోసా విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరైంది కాదన్నారు. ఇప్పటికీ మూడు మాసాలు గడిచిందని ఇప్పుడు కూడా ఒక ఎకరానికి మాత్రమే భరోసా జమ చేయడం ద్వారా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని, ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల సేవలో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయటంలో తీవ్ర జాప్యం చేస్తుందన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలని హేమంతరావు సూచించారు. పార్టీ నిర్మాణ కార్యక్రమాల్లో భాగంగా పార్టీ సభ్యత్వం, శాఖల నిర్మాణంపై దృష్టి సారించాలని సూచించారు. మొక్కజొన్న సహా వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరల కోసం, విబి జి రామ్ జి పథకాన్ని ఉపసంహరణ, నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు తదితర సమస్యలకు సంబంధించి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని హేమంతరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** రోడ్డు ప్రమాదాలను తగ్గించి వాహనదారుల సురక్షిత ప్రయాణాలను ప్రోత్సహించడమే లక్ష్యంగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణకర్ తెలిపారు. శనివారం స్థానిక రైల్వేస్టేషన్, లకారం ట్యాంక్ బండ్ వద్ద ప్రజలు, ఆటోడ్రైవర్లకు రోడ్డుభద్రతపై నిర్వహించిన ఆవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి వాహనదారుడు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమే అరైవ్‌అలైవ్ లక్షమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, సెఫ్ అండ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ అనుసరించడంతో రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ , ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహరచోదకులు వాహన, భీమా పత్రాలు, డ్రైవింగ్‌లైసెన్స్‌లు వెంట ఉంచుకోవాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, వాహనదారులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సాయిస్ఫూర్తిలో అంతర్జాతీయ సదస్సు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో "రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్స్"పై మూడవ అంతర్జాతీయ సదస్సు (ఐసిఆర్టిఈఎం2026) శనివారం కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ రంగాల్లో తాజా పరిణామాలపై సదస్సు ప్రాధాన్యతను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధకులు, విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు పాల్గొని, ఆధునిక సాంకేతికతలు, ఆవిష్కరణలు, పరిశోధనలపై చర్చలు జరిపారు. ముఖ్య వక్తలుగా అజయ్ కుమార్ షా, డాక్టర్ మోహెద్ అక్బర్ పాల్గొని కీలకోపన్యాసాలు అందించారు. సదస్సులో సాంకేతిక పత్రాల సమర్పణలు, ప్యానెల్ చర్చలు, ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించి, ప్రస్తుత పరిశోధన దిశలు, పరిశ్రమ అవసరాలు, భవిష్యత్ అవకాశాలపై పాల్గొనేవారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ప్యాట్రన్‌గా బండి పార్థసారథి రెడ్డి, ప్యాట్రన్‌గా బండి అన్విద వ్యవహరించగా, ప్రోగ్రామ్ చైర్‌గా ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి, కోకన్వీనర్‌గా తోటకూర వీరన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్. రంజిత్ కుమార్ వ్యవహరించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు మద్దతు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని, నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని సిపిఎం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సత్తుపల్లి తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. సిపిఐ (ఎం) మండల కమిటీ సభ్యులు వేపులపాటి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవటంతో  రైతులు తమ పంటలను అరకొర ధరకు అమ్మకానికి పెడుతున్నారన్నారు.  విత్తన కంపెనీ, డీలర్లపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనందరావు, బండి వేలాద్రి, హసావత్ కృష్ణ, కావూరి వెంకటేశ్వరరావు, తడికమళ్ళ రామకృష్ణ, బొప్పన వెంకటేశ్వరరావు, సాదు పున్నమయ్య, కొలిక పోగు జగపతిరావు, కొప్పుల చిన్నస్వామి, విజయ, కమల, నరసింహారావు, వెంకటేశ్వరరావు  పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు



**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల**

**ప్రజాపక్షం/చింతకాని :** ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తెలిపారు. చింతకాని మండలం నాగిలిగొండ లో శాఖ కార్యదర్శి చాట్ల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జమ్ముల మాట్లాడుతూ మోడీ పాలనలో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.పేద ప్రజల సమస్యలు పట్టించుకునే పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేవన్నారు. ఎన్నికల హామీలు నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. ప్రస్తుతం మొక్కజొన్న పంట చేతికొచ్చిన తరుణంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామని సర్కార్ చెబుతున్నప్పటికీ అవి రైతులకు కానరాని దూరంలో ఉన్నాయని, పంట దిగుబడిలో సీలింగ్ ఏర్పాటు చేయడం దారుణమన్నారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలన్నారు. రైతుబంధు విషయంలో కూడా సర్కార్ పూర్తిగా రైతుల ఖాతాల్లో జమ చేయకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి రవీంద్రబాబు, పావులూరి మల్లిఖార్జునరావు, ఏఐకేఎస్ మండల ప్రధాన కార్యదర్శి పదిమల వెంకటనర్సయ్య, షేక్ చిన్న జాన్, పంది శేఖర్, చాట్ల మురార్జి, చాట్ల బాబు, అరికోట్ల భాస్కర్ , దమ్మాలపాటి శ్రీను, కొమ్ము పిలిప్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ సీతారత్నం ట్రస్ట్ సేవలు ఆదర్శనీయం

**-ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు**





**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని రఘునాథపాలెం తహసీల్దార్ ఎస్. శ్వేత తెలిపారు. శనివారం మండల కేంద్రమైన రఘునాథపాలెం గ్రామంలోని ఆరు అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని 12 మంది గర్భిణీలకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తహసీల్దార్ ఎస్. శ్వేత హాజరై గర్భిణీలకు చీరె, సారె, పండ్లు, మిఠాయిలు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అంగన్‌వాడీ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రతిభ కలిగిన విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. సర్పంచ్ గాజుల కృష్ణారావు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాల కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి వెచ్చా అనురాధ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధా రుక్మిణి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు షేక్ నజ్మా, జి. పార్వతి, లక్ష్మి , ఎన్. ఉపవాణి, టి. కవిత, డి. ఉషారాణి, గర్భిణీలు, బంధువులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.72.34కోట్లతో ఏదులాపురం మున్సిపాలిటీ బడ్జెట్



**- హరితహారం, మురికివాడల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయింపు**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీలో చెర్‌పర్సన్ పోకబత్తిని అని అధ్యక్షతన బడ్జెట్‌పై కౌన్సిల్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచానా బడ్జెట్ రూ.72.34కోట్ల87లక్షలతో ప్రవేశపెట్టి ఆమోదించుకున్నారు. ఇది ఏడాదిలోనే ఆరు రెట్లు పెంపు చేసుకునేవిధంగా ప్రవేశపెట్టారు. ఇందులో ఆదాయంలో నుంచి ఉద్యోగుల జీతాలు, పారిశుద్ధ్య నిర్వహణ, కరెంట్‌బిల్లులు, రుణవాయిదాలు వంటి తప్పనిసరి ఖర్చులకు ప్రాధాన్యతనిచ్చారు. అదేవిధంగా మున్సిపాలిటీ సొంత అదాయ వనరులు, స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్లు, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 10శాతం మొత్తాన్ని హరితహారానికి కేటాయించారు. విలీనమైన ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాలు, మైనార్టీలు, మురికివాడలలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం మిగిలిన సొంత నిధులలో 1/3వంతు ప్రత్యేకంగా కేటాయింపులకై ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మున్వర్ అలీ, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, సిపిఐ కౌన్సిలర్లు దండి రంగారావు, మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, దండి శ్రీజ, సిపిఎం కౌన్సిలర్ ఊరడి హైమావతి, కాంగ్రెస్ కౌన్సిలర్లు దివ్య, కడవ నవీన్, పూల్‌చంద్, ప్రసాద్, తమ్మినేని మంగతాయి, శేషమ్మ, కృష్ణకుమారి, వెంపటి ఉమా పాల్గొన్నారు.

# పంపు బిల్లులతో హడలెత్తుతున్న మున్సిపాలిటీ ప్రజలు

**-గత తొమ్మిదేళ్లుగా బిల్లులు కట్టడం లేదంటూ నోటీసులు జారీ**

**- పంపు బిల్లులు చెల్లించినా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ కాని వైనం**

**ప్రజాపక్షం/ మధిర :** గత 9సంవత్సరాలుగా పంపు బిల్లులు కట్టడం లేదని రూ.10వేలకు పైగా పంపు బిల్లులు చెల్లించాలంటూ మధిర మున్సిపాలిటీకి చెందిన అధికారిక యాప్ నుండి పలువురు బాధితులకు మెసేజ్‌లు, నోటీసులు వస్తుండటంతో మధిర మున్సిపాలిటీ ప్రజలు హడలెత్తుతున్నారు. ప్రతి సంవత్సరం పంపు బిల్లులు చెల్లిస్తున్నప్పటికీ మధిర మున్సిపాలిటీ సిబ్బంది ఆలసత్వం వలన ఎన్నో ఏళ్లుగా పంపు బిల్లులు కట్టడం లేదంటూ నోటీసులు జారీ చేస్తుండటంతో ప్రజలు అవాక్కవుతున్నారు. ప్రతి సంవత్సరం మార్చి 31వ తేదీలోపు మధిర మున్సిపాలిటీ వ్యాపార సంస్థలు, సొంత బిల్డింగ్‌లు కలిగిన యజమానులు మున్సిపాలిటీ నుంచి పంపు కనెక్షన్ పొందిన గృహ యజమానులు ఇంటి పన్నులు, పంపు బిల్లులు చెల్లించాలి. మరో మూడు రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగిస్తున్న సందర్భంగా మధిర మున్సిపాలిటీ సిబ్బంది పన్నులు చెల్లించాలని యజమానులకు నోటీసులు పంపించారు. క్రమం తప్పకుండా అనేక సంవత్సరాలుగా పన్నులు చెల్లిస్తున్న వారికి సైతం పన్నులు కట్టాలని నోటీసులు జారీ చేయడంతో గతంలో తాము కట్టిన పన్నులు ఎందుకు జమ కాలేదని పట్టణ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మధిర పట్టణానికి చెందిన వాసిరెడ్డి లక్ష్మి గత 9సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా పంపు బిల్లు చెలిస్తూ ఉన్నారు. కాని ఆమెకు రూ.10వేలు కట్టాలని మున్సిపాలిటీ అధికారక యాప్ నుండి మెసేజ్ వచ్చింది. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రామబ్రహ్మచారికి సైతం ఇదేవిధంగా నోటీసులు వచ్చినట్లు వారు తెలిపారు. పన్నులు చెల్లించినా ఎందుకు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ కావటంలేదని బాధితులు ప్రశ్నిస్తున్నారు. మధిర మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వలననే ఈ విధంగా జరుగుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై తగిన విచారణ జరిపించి ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# కలెక్టర్‌ను కలిసిన తహసీల్దార్లు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం ఖమ్మం అర్బన్ తహసీల్దార్‌గా జయచందర్, కూసుమంచి తహసీల్దార్‌గా సైదులు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిసి మొక్క ను అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించండి : ఎసిపి



**ప్రజాపక్షం/చింతకాని :** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షిత గమ్యం చేరాలని వైరా ఏసీపీ సారంగపాణి ప్రజలకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం పందిళ్ళపల్లి గ్రామంలో పోలీస్ శాఖ ఏర్పాటు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక సర్పంచులు, ప్రజలు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, భాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ప్రజలకు సూచించారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్టం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం అఖిల కంట ఇఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైరా సిఐ వెంకటప్రసాద్, చింతకాని తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు, ఎస్ఐ వీరేందర్, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# సొంతింటి కల నెరవేర్చిన ఇందిరమ్మ ప్రభుత్వం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డుకు చెందిన దిగుట్ల రామాచారి ఉమ దంపతులకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాన్ని శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మంత్రి తరుపున లబ్ధిదారులకు నూతన వస్త్రాలు బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తొలుత 28వ వార్డులోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో నూతన హంగులతో ఏర్పాటు చేసిన మహేష్‌టీ టైంను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం 31వ వార్డు కౌన్సిలర్ ఊరడి హైమావతి, సిపిఎం మున్సిపాలిటీ కార్యదర్శి ఊరడి సుదర్శన్‌రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, భూక్య సురేష్‌నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వెంపటి సురేష్, నూకల రామ్మోహన్‌రెడ్డి, పొన్నెకంటి నరసింహారావు, జైప్రసాద్, కళ్లేం శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణకు సిద్ధం

**ప్రజాపక్షం/ బోనకల్ :** నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈనెల 29న తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో సాయంత్రం 5గంటలకు ఈకార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం చేతుల మీదుగా విగ్రహావిష్కరణ జరుగుతుందని, మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిఆమానులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దు



**ప్రజాపక్షం/ బోనకల్ :** చిన్నపాటి అనారోగ్య లక్షణాలు కనిపించినా వాటిని నిర్లక్ష్యం చేయొద్దని, వైద్యులను సంప్రదించి సలహాలు,సూచనలు పాటించాలని శ్రీరక్షా హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు సూచించారు. గ్రామాల ఆరోగ్యమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఆయన చేపట్టిన శ్రీరక్ష ఆరోగ్య యాత్ర శనివారం మండలంలోని రావినూతల గ్రామంలో నిర్వహించారు. ఈ యాత్రలో భాగంగా ఆరోగ్య సూత్రాలతో కూడిన ప్లే కార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ రావినూతల గ్రామ వీధుల్లో ఆరోగ్య యాత్ర నిర్వహించారు. ఈసందర్భండా డాక్టర్ జివి మాట్లాడుతూ లివర్, కిడ్నీ, గ్యాస్ట్రో, క్యాన్సర్, బిపి, షుగర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భద్రునాయక్ సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య యాత్ర చేపట్టి వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లును, గ్రామ సర్పంచ్, పంచాయతీ పాలకవర్గం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొండపాటి నాగేశ్వరరావు, మైనేని నారాయణ, వట్టికొండ రామకృష్ణ, బిపి నాయక్, కొమ్మినేని నాగేశ్వరరావు, చేబ్రోలు మల్లికార్జున్, తాళ్లూరి సురేష్, జోనబోయిన గురవయ్య, గుగులోతు నరేష్, వీరపనేని అప్పారావు, పరశురాం, శ్రీరక్ష వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఐబిఎం శిక్షణ ముగింపు




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్** : ఏదులాపురంమున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో గల ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఐసీటి అకాడమీఐబీఎం ఆధ్వర్యంలో 5రోజుల పాటు నిర్వహించిన శిక్షణ శనివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు హాజరై విద్యార్థులను అభినందించారు. అలాగే శిక్షణను అందించిన సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ట్రైనింగ్ సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బత్తుల గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, రిసోర్స్ పర్సన్ భరత్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మన్మోహన్‌తివారి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## తమ్మినేనిని కలిసిన సిపిఎం నాయకులు



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్** ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం తెల్దారుపల్లిలోని నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రంను ఖమ్మంరూరల్, ఏదులాపురంమున్సిపాలిటీ సీపీఎం నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ్మినేని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నా రు. సంపూర్ణ ఆరోగ్యంతో త్వరంగా కోలుకుని ప్రజాపక్షాన్న గళమెత్తాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నంద్ర ప్రసాద్, వడ్లమూడి నాగేశ్వరరావు, నందిగామ కృష్ణ, కొప్పుల ఉపేందర్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, గురవయ్య, కొండం కరుణాకర్, యామిని ఉపేందర్, నాగేశ్వరరావు, నరేష్, ప్రసాద్‌రావు, సత్యనారాయణ, మల్లయ్య, వరకుమార్, శ్రీనివాసరావు, ఆంటోని, లాల్‌బాబు, ఖాసిం, నాగేశ్వరరావు ఉన్నారు.

## కళాశాల మైదానాన్ని మినీ స్టేడియంగా అభివృద్ధి చేయాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న ఆట స్థలాన్ని మండలంలోని యువ క్రీడాకారుల కోసం మినీ స్టేడియంగా అభివృద్ధి చేయాలని సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ)అడిషనల్ కలెక్టర్‌ను కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువత ఎక్కువగా ఉన్నప్పటికీ తగిన మౌలిక వసతులు లేకపోవడం వల్ల క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని అభివృద్ధి చేసి మినీ స్టేడియంగా మార్చితే స్థానిక క్రీడాకారులకు శిక్షణతో పాటు పోటీలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ వినతిపై అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల అధికారి, ఎంపీఓ, పీఆర్‌ఏఈ, స్థానిక సెక్రటరీ నెహ్రూ, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## సుబ్లేడు పిహెచ్‌సిలో మెగా హెల్త్ క్యాంప్

### హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగించుకోవాలి : డాక్టర్ వసుంధర



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహిస్తున్నట్లు సుబ్లేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వసుంధర తెలిపారు. ఈ నెల 30న మెగా హెల్త్ క్యాంప్ ను ప్రజల ఆరోగ్య రక్షణకై హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఈ హెల్త్ క్యాంపులో స్పెషలిస్ట్ డాక్టర్లు స్త్రీ వైద్య నిపుణులు,చిన్నపిల్లల వైద్యులు,జనరల్ , కంటి, పంటి ఎముకల వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందిస్తారని రోగులను పరీక్షించి ఔషధాలు అందిస్తారని ఆమె తెలిపారు. అవసరమైతే శస్త్ర చికిత్సల కోసం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రధాని ఆసుపత్రికి తరలిస్తారని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. వైద్య పరీక్షల కోసం వచ్చేవారు తమ ఆధార్ కార్డును తీసుకొని రావాలని ఆమె కోరారు.

## అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**-ఆర్టిసి సమస్యలపై ఎంఎల్‌ఎలతో మంత్రి పొన్నం ముఖాముఖి**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో ఆర్టిసి అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉమ్మడి జిల్లాల వారీగా ఆర్టిసి సమస్యలపై ఆయా జిల్లాల ఎంఎల్‌ఎలతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా శనివారం ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం జిల్లాల ప్రతినిధులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. నియోజక వర్గాల వారీగా కావాల్సిన మౌలిక సదుపాయాలు, కొత్త బస్సులు, బస్ స్టేషన్ల అభివృద్ధి, కొత్త రూట్లు, బస్‌డిపోల అవసరాలపై ప్రజాప్రతినిధులతో మంత్రి సమీక్షించారు. అశ్వారావుపేటలో కావడిగుండ్ల, గుమ్మడివల్లికి దశాబ్దాల కాలం తర్వాత బస్సులు రావడం పట్ల ఎంఎల్‌ఏ ఆదినారాయణ సంతోషం వ్యక్తం చేశారు. శిథిలావస్థలో ఉన్న దమ్మపేట బస్‌స్టేషన్‌కు రూ. 60లక్షల నిధులు మంజూరయ్యాయని త్వరగా పనులు ప్రారంభించాలని కోరారు. భద్రాచలం వెళ్లడానికి విజయవాడ, కొత్తగూడెం నుంచి కాకుండా ప్రత్యామ్నాయ రూట్లలో బస్సులు నడపాలని సూచించారు. పినపాక నియోజక వర్గం గుండాల మండలం రాష్ట్రంలోనే అత్యంత మారుమూల ప్రాంతమని అక్కడ మధ్యాహ్నం సమయంలో అదనంగా బస్సులు నడపాలని ఎంఎల్‌ఏ పాయం కోరారు. సింగరేణి ప్రాంతంలో లక్ష జనాభా ఉందని అక్కడ బస్‌డిపోకు అదనంగా బస్సులు కావాలని కోరారు. ఇల్లందు నియోజక వర్గంలో అదనంగా బస్సులు నడపాలని ఎంఎల్‌ఏ కోరం కనకయ్య కోరారు. వైరా నియోజక వర్గం నాలుగు జిల్లాలకు సరిహద్దుల్లో ఉందని అదనంగా బస్సులు వేయాలని ఎంఎల్‌ఏ రాందాస్ నాయక్ కోరారు. ప్రజాప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించి ఆర్టిసి సమస్యల పరిష్కారానికి మంత్రి సమావేశాలు నిర్వహించడంపై ఎంఎల్‌ఏలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలకు సంబంధించి మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎంఎల్‌ఏలు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమావేశంలో ఎంఎల్‌ఏలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, రాందాస్ నాయక్, కోరం కనకయ్య, ఆర్టిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామస్వామి దేవాలయ చైర్మన్‌గా ముత్తినేని





**ప్రజాపక్షం/చింతకాని :** నాగులవంచ శ్రీ కోదండరామస్వామి దేవాలయ చైర్మన్‌గా ముత్తినేని వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ప్రభుత్వం ఇటీవల దేవాలయ పాలకమండలిని నియమించింది. దేవాలయ కమిటీ చైర్మన్‌గా ముత్తినేని వెంకటేశ్వర్లు, పాలకమండలి సభ్యులుగా వెచ్చ మంగపతి, ఏటుకూరి శిరీష, శిరసాని రమణ ప్రసాద్, పడిశాల మైసయ్య, వెగ్గళం పాండురంగాచారి శనివారం దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తామని ఈ సందర్భంగా నూతన పాలకమండలి పేర్కొంది. తమ పై నమ్మకంతో ఈ నియామకానికి కృషిచేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లుకు నూతన పాలక మండలి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, దేవాదయ శాఖ ఇన్స్‌పెక్టర్ సమత, ఈవో రామకోటేశ్వరరావు, నాగులవంచ సర్పంచ్ నారగాని రాంబాయి, మాజీ సర్పంచ్ కంభం వీరభద్రం, గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మానవ మనుగడకు వృక్షాలే జీవనాధారం

**వృక్షాలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత : ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ కె.వి. రామారావు**



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో వృక్షాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మానవ మనుగడకు వృక్షాలు ప్రధాన ఆధారమని, భూమిపై జీవరాశుల ఉనికి వృక్షాలపై ఆధారపడి ఉందని వృక్షాలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కూసుమంచి డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ కె.వి.రామారావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అడవుల సంరక్షణకై చేపట్టవలసిన కార్యక్రమాలను ఆయన అవగాహన కల్పించారు.తిరుమలాయపాలెం మండల పరిధిలోని చేపడుతున్న సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు కాలు కింద పోతున్న అటవీ భూములను ప్రభుత్వం తిరుమలాయపాలెం పులి గుట్ట ప్రాంతంలో భూమిని కేటాయించిందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ అటవీ సంపాదన కాపాడుకోవాలని వృక్షాలను కాపాడడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ప్రతి జీవకోటికి ప్రాణవాయువు అందించేది వృక్షాలేని వాతావరణ సమతుల్యత తో వర్షాలు సరైన సమయంలో కురుస్తాయని తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని ఆయన తెలిపారు. ఏసవికాలంలో రైతులు దుక్కులు సిద్ధం చేసుకునే సమయంలో వ్యవసాయ వ్యర్థాలకు నిప్పు పెట్టడం ద్వారా వృక్షాలకు అంటుకొని పెద్ద ఎత్తున అటవీ సంపద కాలుతుందని అలాంటి పనులు రైతులు చేయొద్దని సూచించారు. జాతీయ రహదారి వెంబడి పెంచుతున్న వృక్షాలను సైతం నిప్పు అంటిస్తున్నారని అలాంటి వారిపై అటవీ చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. తిరుమలాయపాలెం మండల లో అయినా అక్రమంగా కలప రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధారావత్ సుజాత, ఉపసర్పంచ్ బుర్ర వాసు, పంచాయతీ కార్యదర్శి భవ్య, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, గ్రామ పెద్దలు కొమ్ము శ్రీను కొలిచలం స్వామి ఏపూరి దాసు వార్డు సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎర్త్ అవర్‌పై అవగాహన



**ప్రజాపక్షం/పాల్వంచ :** స్థానిక దమ్మపేట సెంటర్‌లోని త్రివేణి పాఠశాలలో విద్యార్థులకు ఎర్త్ అవగాహన కార్యక్రమంలో శనివారం నిర్వహించారు. ఈ సంధర్భంగా కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ పాల్వంచ 44వ, డివిజన్ కార్పోరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీరోజు వినియోగించే విద్యుత్‌ను కొంతసేపు నిలిపివేయటం అనంతరం దానిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో అవగాహన కల్పించారు. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల పేరెంట్స్‌తో సంతకాల సేకరణ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్‌ఓ కాట్రగడ్డ మురళి క్రిష్ణ, ప్రిన్సిపాల్ రామమూర్తి, కిడ్స్ ఇంచార్జి కవిత పాల్గొన్నారు.

## ఈ ఆశయం ముందుకు సాగాలి

- గవర్నర్ శివప్రతాప్ శుక్లా
- భద్రగిరి మార్ట్‌ను ప్రారంభించిన గవర్నర్
- గిరి ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించిన దంపతులు
- నాడు గిరిజన మ్యూజియం నేడు గిరిజన బజార్
- ఐటిడిఏ పిఓకు ప్రశంసల వెల్లువ
- ప్రత్యేకంగా అభినందించిన తుమ్మల







**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా చేపట్టిన ఈ ఆశయం ముందుకు సాగాలని గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల ఆకాంక్షించారు. ఐటిడిఏ ద్వారా ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్‌ను రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ఆయన శనివారం ప్రారంభించారు. భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ఫల సముదాయాలు అధికంగా లభించే అవకాశం ఉందని, దీంతోపాటు గిరిజన మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రధానంగా లక్ష్యంగా గిరి మార్ట్ ఏర్పాటు చేసినట్లు గవర్నర్‌కు మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మార్ట్‌లోని అటవీ ఉత్పత్తులను గవర్నర్ దంపతులు పరిశీలించారు. ప్రజా ఉపయోగ కరమైన అనేక ఉత్పత్తులను ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయం అంటూ, మరింతంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని గవర్నర్ తెలిపారు. ఈ మార్ట్ ప్రజలకు ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని, ఏర్పాటుకు కృషి చేసిన పిఓ రాహుల్‌ను అభినందించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ కల్పించడంతో పాటు స్థానిక గిరిజన కుటుంబాలకు ఆర్థిక బలాన్ని అందించే సదాశయంతో ఏర్పాటు చేసిన ఈ మార్ట్‌ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ట్రైబల్ మ్యూజియం వంటి వినూత్న కార్యక్రమాలతో గుర్తింపు పొందిన పిఓ రాహుల్ భద్రగిరి మార్ట్ అందుబాటులోనికి తేవడం మరో మైలురాయిగా నిలుస్తుందన్నారు. గిరిజనుల సాంప్రదాయ ఉత్పత్తులు, వారి ప్రతిభకు సరైన గుర్తింపు ఇవ్వడం, వారి జీవనోపాధిని మెరుగు పరచడమే లక్ష్యంగా ఈ మార్ట్‌ను ఏర్పాటు చేయడం గర్వకారణం అన్నారు. ప్రజలు గిరిజన ఉత్పత్తులు కొనుగోలు చేసి గిరిజన ఎస్‌హెచ్‌జి గ్రూపు మహిళలు, గిరిజన రైతులకు ఆర్థికంగా చేయూత అందించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గిరిజన ఉత్పత్తులు వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఐటిడిఏ పిఓ గవర్నర్ దంపతులకు వివరించారు. అనంతరం గిరిజన కళాకారులు స్వయంగా చెక్కిన చెక్క బొమ్మను జిల్లా కలెక్టర్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు, సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐటిడిఏ యూనిట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నాడు-నేడు...

గత ఏడాది సరిగ్గా శ్రీరాముని పట్టాభిషేకం నాడు ఆనాటి గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ చేతుల మీదుగా గిరిజన మ్యూజియం ప్రారంభం కాగా, ఇప్పుడు అదే వేడుక నాడు ప్రస్తుతం గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా భద్రగిరి మార్ట్ ప్రారంభమైంది. దూరదృష్టిలో గిరిజనాభివృద్ధి, సంస్కృతి సంప్రదాయాల కాపడటమే లక్ష్యంగా ఐటిడిఏ పిఓ చేస్తున్న కృషి ప్రశంసలు అందుకుంటోంది. గిరిజన మ్యూజియంను ఎంతో మంది సందర్శించి ప్రశంసలు కురిపించారు. అంతరించి పోతున్న గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు ఏర్పాటు చేసిన ఈ మ్యూజియం ముందు తరాలకు సజీవ సాక్ష్యం. దేశ విదేశాల నుండి ఎందరో ఇక్కడి చేరుకుని మ్యూజియాన్ని తిలకించారు. శ్వేత దేశస్తులు సైతం మ్యూజియం గురించి తెలుసుకుని భద్రాచలం చేరుకుని సందర్శించి గిరిజనుల పనిముట్లు, ఆహార అలవాట్లు, ఆచార వ్యవహారాలను తెలుసుకుని అబ్బురపడ్డారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో ఏర్పాటైన భద్రగిరి మార్ట్ మరోమైలు రాయి కానుంది. అటవీ ఫల సముదాయాలు దళారుల పాలు కాకుండా వాటిని గిరిజన మహిళా సంఘాలు సేకరించి గిరి మార్ట్‌లో ఉంచి అమ్మకాలు సాగించనున్నారు. అదేవిధంగా సేంద్రీయ పద్ధతుల్లో సాగుచేసిన పండించిన పలు రకాల తృణధాన్యాలతో పాటు ఉలు రకాల ఉత్పత్తులు, బియ్యం, పప్పు ధాన్యాలు, ఇతర నిత్యవసర సరుకులు ఈ భద్రగిరి మార్ట్‌లో లభ్యమయ్యేలా ఉంచారు. కొనుగోలుదారులకు సరసరమైన ధరలకు, నాణ్యమైన ఉత్పత్తులు అందించనున్నట్లు ఐటిడిఏ అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా గిరిజన మహిళా సంఘాలు ఐటిడిఏ సహాయ సహకారంతో తయారు చేసిన పలు రకాల తృణ ధాన్యాల ఉత్పత్తులపై దేశప్రధాని నరేంద్రమోడి మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రశంశించిన విషయం విధితమే.

### ప్రత్యేకంగా అభినందించిన తుమ్మల....

ఐటిడిఏ పిఓ చేస్తున్న విన్నూతన కృషిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు. గిరిజనాభివృద్ధి కోసం నియమితులైన అధికారులు గిరిజనుల ఆర్థికాభివృద్ధి కోసం చేసే కృషి చిరకాలం గుర్తుండిపోతుందని, ఇలాంటి కార్యక్రమాలకు పిఓ రాహుల్ శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. లక్ష్యాలు చేరుకునేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఇటు గిరిజన సంఘాలతో పాటు గిరిజన మహిళా స్వయం సహాయక సంఘాలు పిఓను కృతజ్ఞతలు తెలుపుతుండగా, ఒకే వేదికపైకి గిరిజన ఉత్పత్తులతో పాటు తృణధాన్యాలు, పలు రకాల వస్తువులు తీసుకురావడం ప్రశంసనీయం అంటూ ప్రజలు అంటున్నారు.

## విలేకరుల పేరుతో తప్పుడు ఫోన్లు

**-కూసుమంచి పదో తరగతి కేంద్రంలో విద్యార్థులకు భయాందోళనలు**


**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులు, తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. పరీక్షల నిర్వహణ సజావుగా సాగుతున్నప్పటికీ, కొందరు వ్యక్తులు విలేకరుల పేరుతో, మరికొందరు పేరెంట్స్ పేరుతో జిల్లా విద్యాశాఖ అధికారులకు, ముఖ్యంగా డీఈవోలకు ఫోన్ చేసి తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పరీక్షా కేంద్రంలో ప్రశ్నాపత్రాలు ఆలస్యంగా వచ్చాయని, విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, కొందరు ఉపాధ్యాయులు నిబంధనలు పాటించడం లేదని, కేంద్రంలో అవ్యవస్థ నెలకొన్నదని ఫోన్ల ద్వారా తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే స్థానికంగా పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉండగా, ఈ ఫోన్ కాల్స్ కారణంగా అధికారులు, పర్యవేక్షకులు, విద్యార్థులు, తల్లిదండ్రులలో అనవసర ఆందోళన నెలకొంటోంది. ప్రత్యేకంగా పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైనవిగా ఉండటంతో, ఇలాంటి తప్పుడు ప్రచారాలు విద్యార్థుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరీక్షా కేంద్రం వద్దకు వచ్చే కొందరు వ్యక్తులు తమను మీడియా ప్రతినిధులమని, మరి కొందరు తల్లిదండ్రులమని చెప్పి అధికారులను ఫోన్ల ద్వారా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో పరీక్షా కేంద్రం వద్ద భయానకమైన వాతావరణం నెలకొంటోందని, విద్యార్థులు పరీక్షలపై దృష్టి పెట్టాల్సిన సమయంలో భాయందోళనలకు గురవుతున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు అంటుకున్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి కానీ బయట నుండి కొందరు కావాలనే అపోహలు సృష్టిస్తున్నారని తల్లిదండ్రులు అంటున్నారు. పిల్లలు చదివింది రాయాల్సిన సమయంలో ఇలా భయపెట్టడం సరికాదు అని పలువురు తల్లిదండ్రులు పేర్కొన్నారు. అధికారులు కూడా వాస్తవ పరిస్థితిని తెలుసుకోకుండా ఫోన్ కాల్స్ ఆధారంగా ఆదేశాలు ఇవ్వడం వల్ల కేంద్ర సిబ్బందిపై అనవసర ఒత్తిడి పెరుగుతోందని సమాచారం. దీని వల్ల పరీక్షా నిర్వహణలో అంతరాయం కలిగే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు, పోలీసులు విచారణ చేపట్టి, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద అనవసర రద్దీని నియంత్రించి, అధికారిక సమాచారం మాత్రమే విద్యాశాఖ జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులు పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తులో సంబంధం ఉన్న పదో తరగతి పరీక్షల సమయంలో తప్పుడు ప్రచారాలు, అపోహలు, ఫోన్ కాల్స్ నిలిపివేసి, ప్ర శాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాం గం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## గవర్నర్‌కు ఘనస్వాగతం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి పట్టాభిషేక మహోత్సవానికి హాజరుకావడానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల భద్రాచలం విచ్చేశారు. ఈసందర్భంగా సారపాకలోని ఐటిసి హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గవర్నర్‌కు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు గవర్నర్‌కు పుష్పగుచ్చాలు అందజేసి, ఆత్మీయంగా ఆహ్వానించారు. అనంతరం గవర్నర్ భద్రాచలం ఆలయానికి చేరుకుని పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కస్తూరిబాలో సహాయక వంట కుక్ పోస్టు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సహాయక వంట కుక్ పోస్టుకు మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ సూరయ్య సూచించారు. శనివారం ఎంఈఓ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కస్తూరిబా పాఠశాలలో నాన్ టీచింగ్ సిబ్బంది భర్తీకి అనుమతి వచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా సహాయ వంట కుక్ పోస్టుకు అర్హత గల మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మండల పరిధిలోని మహిళలు, కనీసం ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని, అన్ని కులాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తులను మార్చి 31, 2026 సాయంత్రం 5గంటలలోపు ఎంఈఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అవసరమైన పత్రాలు స్టడీ సర్టిఫికేట్, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, నివాస ధ్రువీకరణ పత్రం, వివరాలలో కూడిన బయోడేటా సమర్పించి అన్ని సర్టిఫికెట్లపై గెజిటెడ్ అధికారి సంతకం తప్పని సరిగా ఉండాలని తెలిపారు. అర్హత గల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలి



**ప్రజాపక్షం/కారేపల్లి:** విద్యార్థులు భయం విడిచి ధైర్యంగా పరీక్షలు రాయాలని అదనపు కలెక్టర్ శ్రీజ సూచించారు. శనివారం ఆమె పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఆమె, అక్కడి మైదానాన్ని క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. బాలుర వసతి గృహ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, తగిన చర్యలు చేపట్టాలని ఎంపీడీవో, తహసీల్దార్, ఎంపీఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీఓ రవీంద్ర ప్రసాద్, పిఆర్ ఏఈ రాజశేఖర్, స్థానిక సర్పంచ్ మేదరి టోనీ ప్రతాప్, పంచాయితీ కార్యదర్శి నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి తహశీల్దార్‌గా సైదులు బాధ్యతలు



**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి మండల నూతన తహశీల్దారుగా డి సైదులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కూసుమంచి తహశీల్దారుగా పని చేసిన రవి కుమార్ ఇటీవల జిల్లాలో బదిలీలలో భాగంగా ముదిగొండ మండలానికి బదిలీ కాగా ఖమ్మ అర్బన్ మండల తహశీల్దారుగా క్రితంలో బాధ్యతలు తీసుకున్న డి సైదులు ఇప్పుడు నూతనంగా కూసుమంచి తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆర్ఐలు రాము, జ్యోతి, సీనియర్ అసిస్టెంట్ మురళి, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి ఆహ్వానించారు. ఇంకా పలువురు రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతల నేపథ్యంలో మండల ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తహశీల్దార్ డి సైదులు తెలిపారు.

## ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ



**ప్రజాపక్షం/పాల్వంచ :** కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ పాల్వంచ పరిధి 9వ, డివిజన్ రామచంద్రాపురం (గుడిపాడు)లో శ్రీ బాలాజీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యులు కిషోర్, రాజేష్‌లు ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సంధర్భంగా చికిత్స తీసుకొన్న 40 మందికి శ్యామలా గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్. సరేష్‌రెడ్డి తల్లిదండ్రులైన శ్రీలత, రామిరెడ్డి చేతుల మీదుగా ఉచితంగా కళ్ళజోళ్ళను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ఆరెం ప్రశాంత్, ఎన్ఎస్ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యం తగ్గించాలి

**-సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలపై విచారణ జరిపించాలి**
**-కార్మికుల హక్కుల సాధన సింగరేణి పరిరక్షణ కోసం..**
**-సేవ్ సింగరేణి నినాదంతో ప్రచార జాత ప్రారంభించిన ఏఐటీయూసీ**



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సింగరేణిలో పెరుగుతున్న రాజకీయ జోక్యాన్ని తగ్గించాలని, అప్పుల ఊబిలో కోరుకున్న సింగరేణి బయట పడేయడంతో పాటు, సేవ్ సింగరేణిలో బాగంగా కార్మికుల హాక్కుల సాధన, సింగరేణి పరిరక్షణ కోసం ఈ నెల18 నుండి మంచిర్యాల జిల్లా శ్రీరాంపురం ఆర్కే మైన్ నుండి ప్రారంభమైనా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రచార జాత ప్రారంభమైంది. ఈ ప్రచార జాత శనివారం సత్తుపల్లి జేవిఆర్, సింగరేణి ఓసీలకు చేరుకుంది. సింగరేణి కార్మికులతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ వసతి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి, ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ లు మాట్లాడారు. గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలు సింగరేణికి పూర్తి రాజకీయ రంగు పులిమి, నేడు సింగరేణి దివాళా తీసే స్థాయికి తెచ్చారని మండిపడ్డారు. గతంలో సిఎస్ ఆర్ నిధులు రూ.కోటిని నేరుగా ఎమ్మెల్యేలకు అందిస్తే, నేటి ముఖ్యమంత్రి ఏకంగా రూ.3 కోట్లు ఇస్తున్నాడని, సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సిన నిధులను, సింగరేణికి అవసరం లేని ప్రాంతాలలో ఖర్చు చేస్తూ పక్కదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో మెడికల్ బోర్డును యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. మారుపేరు ఉన్న వారిని సొంత పేర్లతో చేస్తానని నాటి సీఎం కేసీఆర్ చెప్పిన జరగలేదని, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పి చేయడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మారుపేర్లపై ఉన్నవారిని సొంత పేర్లతో మార్చితే పిల్లల



ఉద్యోగాలకు ఇబ్బంది జరగకుండా ఉంటుందన్నారు. మారు పేర్లు ఉన్న కార్మికులు మృతి చెందిన, మెడికల్ అన్ ఫిట్ అయినా, వారి పిల్లలకు దక్కాల్సిన ఉద్యోగం దక్కటం లేదని, తండ్రి ఇంటి పేరు, తండ్రి పేరు మార్పును సాకుగా చూపి ఉద్యోగాలు ఇవ్వడం లేదని విచారం వ్యక్తం చేశారు. పెరిగిన రాజకీయ జోక్యాన్ని తక్షణమే తగ్గించాలని, కొందరు అధికారులు స్వార్ధ రాజకీయాల కోసం సింగరేణి భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. సేవ్ సింగరేణిలో భాగంగా ఈనెల 30న కొత్తగూడెంలోని హెడ్ ఆఫీస్ వద్ద వంటావార్పు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేసి సింగరేణి రక్షిస్తామన్నారు. ప్రతిదానిని లెక్కలతో సహా కక్కిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, వైవి రావు, సెంట్రల్ సెక్రెటరీ వీరస్వామి, బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ భీమయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ సూర్యప్రకాశ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, ఏఐటీయూసీ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, తడికమళ్ళ యోబు తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ తహసీల్దార్‌గా జయచందర్ బాధ్యతలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం అర్బన్ తహసీల్దార్‌గా జయచందర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. చింతకాని తహసీల్దార్‌గా పనిచేస్తున్న జయచందర్ బదిలీపై ఖమ్మం అర్బన్ తహసీల్దార్‌గా వచ్చారు. అర్బన్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న సైదులు బదిలీపై కూసుమంచి వెళ్లారు.

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సిపి సునీల్‌దత్



**ప్రజాపక్షం/వైరా:** వైరా పోలీస్‌స్టేషన్ వద్ద కంటైనర్ లారీ ఆర్‌టిసి బస్సు ఢీకొన్న ప్రమాద ఘటన తెలుసుకొని ఖమ్మం సిపి సునీల్‌దత్ శనివారం వైరాలో ప్రమాదం జరిగిన స్థలం వద్దకు వచ్చి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులకు స్వల్ప గాయాలైన విషయాన్ని వైరా పోలీసులు సిపికి వివరించారు. అనంతరం సిపి సునీల్ దత్ పోలీసులకు పలు సూచనలు చేశారు. ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపటాటలని, ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి సారంగపాణి, సిఐ వెంకటప్రసాద్, అదనపు ఎస్సై పవన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌టిసి బస్సు, కంటైనర్ ఢీ

**పలువురికి స్వల్ప గాయాలు**

**క్షతగాత్రులను హాస్పిటల్‌కి తరలించిన ఏసిపి**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో శనివారం కంటైనర్ లారీ బస్సు ఢీకొన్న ఘటనలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే తల్లాడ వైపు నుండి ఖమ్మం వెళుతున్న కంటైనర్ ఆర్‌టిసి బస్సు ఢీకొనడంతో బస్సులో ఉన్న ప్రయాణీకులు 24 మందికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలం వద్దకు వచ్చి పరిస్థితి గమనించి గాయపడిన వారిని 108 ద్వారా ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలం వద్దకు చేరుకున్న ఏసిపి సారంగపాణితో బస్ కంటైనర్ ప్రమాద విషయం తెలుసుకున్న ఏసిపి సారంగపాణి సంఘటన వద్దకు వచ్చి పరిస్థితిని అడిగి తెలుసుకొని క్షతగాత్రులను అధైర్యం పడకుండా ధైర్యం చెప్పి వారిలో భరోసా నింపారు. అనంతరం ప్రమాదం జరిగిన తీరును తెలుసుకొని విచారణ చేపట్టాల్సిందిగా పోలీసులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటప్రసాద్, అదనపు ఎస్సై పవన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దంపింగ్‌యార్డ్ పనులను ప్రారంభించండి

**- అదనపు కలెక్టర్ శ్రీజ**



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు దిద్దుపూడి 81వ నెంబర్ సర్వే నెంబర్‌లో ఉన్న రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని శనివారం అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. ఇటీవల వైరా మున్సిపాలిటీకి దంపింగ్‌యార్డ్ నిర్మాణం కోసం కొణిజర్ల మండలం దిద్దిపూడి రెవెన్యూలో 81 సర్వే నెంబర్‌లో రెండు ఎకరాల భూమిని వైరా మున్సిపాలిటీ అవసరాల నిమిత్తం దంపింగ్‌యార్డ్ నిర్మాణానికి కేటాయిస్తూ తహశీల్దార్ ఆర్డర్ కాపీని మున్సిపల్ అధికారులకు అందజేశారు. అందులో భాగంగా అదనపు కలెక్టర్ శ్రీజ పరిశీలించి దంపింగ్‌యార్డ్ నిర్మాణ స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి వాడుకలోకి తెచ్చే విధంగా పనులు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ గురులింగంను ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కాపా చంద్రకళ, కొణిజర్ల తహశీల్దార్ అరుణను ప్రజల సమస్యలు ఏంటి వారికి ప్రాబ్లం ఏంటని అడిగి తెలుసుకున్నారు. ఈ దంపింగ్‌యార్డ్ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ అధికారి గుగులోతు వీరన్న, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మెడికల్ గుగులోతు వీరన్న, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ, పలువురు ప్రభుత్వ అధికారులు, గంగవరపు కిషన్, తోటకూర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా గ్యాస్ నిల్వచేస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/ తల్లాడ :** ఎవరైనా అక్రమంగా గ్యాస్ బండలను నిల్వ చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై డిఎస్ఓ చందన్‌కుమార్ హెచ్చరించారు. శనివారం ఖమ్మం జిల్లా తల్లాడలో ఆయన ఆధ్వర్యంలో పలు హోటళ్లు, దుకాణాల్లో దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ బండలను స్వాధీనం చేసుకున్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, ఎవరైనా అక్రమంగా గ్యాస్ బండలను నిల్వ చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ దాడుల్లో ఖమ్మం అర్బన్ డిటి మజ్జు, వెంకటేశ్వరరావు, తల్లాడ, ఏన్కూరు ఆర్‌ఐలు కిరణ్‌కుమార్, వీరయ్య పాల్గొన్నారు.

# వాహనదారులు నిబంధనలు పాటించాలి

**- పరిమితికి మించి వాహనాల్లో ఎక్కించవద్దు**
**- వైరా ఏసిపి ఎస్.సారంగపాణి**



**ప్రజాపక్షం/వైరా :** వాహనదారులు వాహనాల్లో ప్రయాణం చేసే సమయంలో పరిమితికి మించి ఎక్కించవద్దని వైరా ఏసిపి ఎస్.సారంగపాణి అన్నారు. శనివారం వైరా పోలీస్‌స్టేషన్ సమీపంలో తుఫాన్ వాహనంలో పరిమితికి మించి ఎక్కువ ప్రయాణీకులను ఎక్కించుకొని వెళుతున్న వాహనాన్ని ఆపి వాహనంలో ఉన్న ప్రయాణీకులకు వాహన డ్రైవర్‌కు ఏసిపి సారంగపాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ ఆటోలు, కార్లు, ఇతర వాహనాల్లో ప్రయాణీకులను ఎక్కించుకునేటప్పుడు స్థాయికి మించి ఎవరిని ఎక్కించవద్దని ఆయన సూచించారు. పరిమితికి మించి వాహనంలో ఎక్కించడం వలన ప్రయామాలకు కారణం అవుతాయని, దానివలన కుటుంబాలు నష్టపోతాయని తెలిపారు. ప్రమాదాలు జరిగేటప్పుడు తీరును ఆయన క్షుణ్ణంగా వారికి వివరించారు. అదేవిధంగా ముఖ్యంగా ఆటోలు, ట్రాలీల్లో ప్రయాణీకులను పరిమితికి మించి కూర్చోబెడితే దానివలన ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో కనీసం ఆటోడ్రైవర్ స్టీరింగ్ నడిపే విధంగా లేకుండా కూర్చోబెట్టడం వలన స్టీరింగ్ తిరగక ఎన్నో ప్రమాదాలు జరిగి మరణించిన సంఘటనలు ఉన్నాయని ఆయన వారికి తెలిపారు. ప్రజలు కూడా ప్రయాణాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని స్థాయికి మించి వాహనాలు ఎక్కువవద్దని ఏసిపి సారంగపాణి సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా అదనపు ఎస్సై పవన్, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణా తరగతులు విజయవంతం




**ప్రజాపక్షం/ తల్లాడ :** గత ఐదు రోజులుగా స్థానిక రైతు వేదిక నందు మొదటి విడత తొమ్మిది గ్రామపంచాయతీల వార్డు సభ్యులకు ఇస్తున్న శిక్షణా కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. చివరిరోజు కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కోర్స్ కో ఆర్డినేటర్ అంబటి శ్రీధర్ హాజరై మాట్లాడుతూ ఈ వారంరోజులు మీరు తీసుకున్న శిక్షణను క్షేత్రస్థాయిలో అమలు చేసి అన్ని రకాలుగా గ్రామాభివృద్ధికి దోహదపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌లకు వేసవికాలం దృష్ట్యా మంచినీటి కొరత లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు ధృవీకరణ పత్రాలు, షీల్డ్, జనపనార బ్యాగులను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏనుగు సురేష్‌బాబు, మండల వ్యవసాయాధికారి తాజుద్దీన్, వ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రత్యేక శిక్షకులు జొన్నలగడ్డ పరుశురాం, స్థానిక పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదం





**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్ పాషా**

**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుఢ్యానికి దోహదపడతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. మండల కేంద్రంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని యువత ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధాన ఉత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతి ప్రధానం చేశారు. ప్రథమ విజేతగా బెంగాల్ టైగర్స్(తౌహిద్)20000 రూపాయలు ప్లస్ ట్రోఫీ సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా స్పాన్సర్ చేశారు. అలాగే ద్వితీయ బహుమతి ఆరిఫ్ అలవెన్స్ 12వేల రూపాయలు ప్లస్ షిల్డును వైరా పాషా స్పాన్సర్ చేశారు. అలాగే అలాగే టోర్నమెంట్ మొత్తంలో అత్యధిక ప్రతిభ కనబరిచిన కడప నవీన్‌కు వేల సిరీస్ అవార్డులను ప్రధానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని క్రీడలు ఆటగాళ్ల మధ్య మాత్రమే కాదు, దేశాల మధ్య, సంస్కృతుల మధ్య అంతరాలను తొలగిస్తాయన్నారు. క్రీడల్లో సహకారం, సమన్వయం, ధృఢ నిశ్చయం, సహనం వంటి లక్షణాలు పెంపొందుతాయన్నారు. వ్యక్తుల మధ్య, సమాజాల మధ్య, స్నేహ బంధాలను పెంపొందించడానికి సహాయపడతాయన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు సయ్యద్ హాఫీజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, సర్పంచ్ వజ్జా ఉమా, ఆళ్లపల్లి ఉప సర్పంచ్ సయ్యద్ ఆరిఫ్, సిపిఐ నాయకులు వచ్చా పగడయ్య, రాంబాబు, చిరంజీవి, మేనేజ్మెంట్ ముక్తియార్, ఖయ్యూం ఫయాం, తౌహీద్, ఆరిఫ్, కాలిద్, సమీర్, నవీన్, అడప సాయి, చింటూ సల్మాన్, అడ్డు అబ్బాస్, వినోద్, ప్రణయ్, హనీఫ్, రహీం, తేజ, స్టాలిన్, ఖదీర్, మతిన్, నదీమ్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.


# పాత పద్ధతిలోనే సింగరేణి మెడికల్ బోర్డు నిర్వహించాలి



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** కార్మిక మెడికల్ బోర్డు నిర్వహణ వల్ల సింగరేణిపై ఆర్థిక భారం పడుతుందని అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని ఏఐటియూసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (గుర్తింపు సంఘం) కార్మిక నాయకులు మండిపడ్డారు. భట్టి వ్యాఖ్యలకు నిరసనగా పివికే 5గని వద్ద ముఖానికి నల్ల బ్యాడ్జీలు ధరించిన అంబేద్కర్ చిత్రపటానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి వి మల్లిఖార్జున రావు మాట్లాడుతూ సంగరేణి కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల మెడికల్ అన్‌ఫిట్ వల్ల సింగరేణి సంస్థపై ఆర్థిక భారం పడిందని భట్టి వ్యాఖ్యలు చేయడం ముమ్మాటికీ కార్మికులకు ద్రోహం చేసే ఉద్దేశ్యమే అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పాతపద్ధతిలోనే మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య, ఆఫీస్ బ్యారర్స్ సందెబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, పివికే 5 పిట్ కార్యదర్శి భుక్య రమేష్, ఏరియా స్టోర్ పిట్ కార్యదర్శి కమల్, అసిస్టెంట్ పిట్ సందీప్, సేఫ్టీ కమిటీ సభ్యులు రామచందర్, మహేష్, సుమన్, కుమార్ రావు, జనరర్ సేఫ్టీ ఇంచార్జ్ సంజీవ్, సుభాష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మ ణ్, సహాయ కార్యదర్శి దేవ్‌సింగ్, గణేష్, నరేష్, ఫక్రుద్దీన్, శివ, వినోద్, సురేష్, సంతానం, దాసరి శ్రీను, నాగార్జున పాల్గొన్నారు.

# మేజర్ గ్రామపంచాయతీలకు ఇన్చార్జి కార్యదర్శులు

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో.. పనుల జాప్యం**
**- అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యాలు**




**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుంటే తిరుమలాయపాలెం మండలంలోని మేజర్ గ్రామపంచాయతీలు అయిన పిండిప్రోలు తిరుమలయపాలెం గ్రామ పంచాయతీలకు రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శులను నియమించకుండా ఇన్చార్జి కార్యదర్శులను నియమించి ప్రగతి ప్రణాళిక లక్ష్యాలను జిల్లా అధికారులు నీరుగా అరుస్తున్నారు. తిరుమలాయపాలెం మండలంలోని మొత్తం 40 గ్రామ పంచాయతీల పరిధిలో మేజర్ గ్రామ పంచాయతీలు పిండిప్రోలు తిరుమలాయపాలెం తోపాటు బీరోలు గ్రామపంచాయతీలు ఉండగా ఈ గ్రామపంచాయతీలలో 370 జీవో ప్రకారం సీనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం నియమించింది ఇటీవల డిప్యూటేషన్ పై పంచాయతీ కార్యదర్శులు తమ సొంత జిల్లాలకు వెళ్ళగా బీరోలు గ్రామపంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శు మౌనికాని నియమించగా పిండిప్రోలు, తిరుమలాయపాలెం గ్రామాలలో 3500 మంది ఓటర్ల ఉన్న మేజర్ గ్రామ పంచాయతీలలో ఇన్చార్జి కార్యదర్శులను నియమించడం పలు విమర్శలకు తావిస్తోంది. తిరుమలాయపాలెం గ్రామపంచాయతీకి కొక్కిరేణి గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శి భవ్య ను పిండిప్రోలు గ్రామ పంచాయతీకి దమ్మాయిగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ ను నియమించడం గ్రామపంచాయతీ పనులకు ఇబ్బందులు అవుతున్నాయని పంచాయతీ పాలకవర్గాలు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారి పిండిప్రోలు, తిరుమలాయపాలెం మేజర్ గ్రామపంచాయతీలకు సీనియర్ పంచాయతీ కార్యదర్శులు నియమించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


# జిల్లాలో మార్కెట్ కమిటీల ద్వారా రూ.45.07 కోట్లు

**జిల్లా మార్కెటింగ్ అధికారి యం.ఏ.ఆలీం**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటిల ద్వారా ఈ ఏడాది రూ.45.07 కోట్ల ఆదాయం సమకూరినట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి యం.ఏ.ఆలీం పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం ను శనివారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని 21 చెకోపోస్టుల ద్వారా మార్కెట్ కమిటి కార్యాలయాల ద్వారా ఈ ఏడాది టార్గెట్ కు చేరువలో ఉన్నట్లు తెలిపారు. ఈ సీజన్ లో రూ.69.50 కోట్ల ను వసూలు లక్ష్యం ఉండగా, ఇప్పటికే రూ.45.07 కోట్ల ను వసూలు చేసినట్లు తెలిపారు.అంతే కాకుండా ధాన్యం కోనుగోలు కు సంబంధించి సివిల్ సప్లై శాఖ నుంచి రూ.3.92 కోట్లు, ప్రవేట్ గా రూ.8 కోట్లు రావాల్సి ఉందని తెలిపారు. జిల్లాలో మత్కేపల్లి నూతన మార్కెట్ అభివృద్ధి కి ఖమ్మం మార్కెట్ నుంచి రూ.7 కోట్లు, నేలకొండపల్లి మార్కెట్ నుంచి రూ.1 కోటి ని అందించాలని ప్రతిపాధనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అదే విధంగా సిబ్బంది ని కూడ ఖమ్మం మార్కెట్ నుంచి ముగ్గురు, నేలకొండపల్లి మార్కెట్ నుంచి నలుగురు ను సర్దుబాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చోరవ తోఖమ్మం లో రూ.155 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న అత్యాధునిక మిర్చి మార్కెట్ ను జూన్ నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ మార్కెట్ వలన దాదాపు 2 లక్షల బస్తాలు నిల్వలు చేసుకునే సామర్ధం ఉంటుందని తెలిపారు. జిల్లాలో సీసీఐ 8 కేంద్రాల ద్వారా 20 వేల మంది రైతుల నుంచి 45 వేల మెట్రిక్ టన్నుల పత్తి ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కపాస్ కిసాన్ విధానం రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కోన్నారు.

# నిరుద్యోగుల హామీలను నెరవేర్చాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆల్ ఇండియా యూత్ ఫడరేషన్ (ఏఐవైఎఫ్) పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఏటా 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని, నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం నిరుద్యోగ యువతను వంచించడమేనని మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్‌లో ప్రకటించిన రూ.5 లక్షల వడ్డీ లేని రుణాలు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, ఉచిత శిక్షణ వంటి హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు మల్లెబోయిన ఉపేందర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాలపాటి అశోక్ ఉన్నారు.

# మద్యం మత్తులో విధులకు హాజరైన అధికారి

**ఆగ్రహించిన జిల్లా మార్కెటింగ్ అధికారి**




**ప్రజాపక్షం/నేలకొండపల్లి:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శి పంతులు శనివారం మద్యం మత్తులో విధులకు హజరయ్యారు. జిల్లా మార్కెటింగ్ అధికారి ఏంఏ ఆలీం మార్కెట్ ఆకస్మిక తనీఖీలో కార్యాలయం కు వచ్చారు. మద్యం మత్తులో ఉన్న కార్యదర్శి ని గమనించారు. ఎందుకు మద్యం తాగి వచ్చారని ప్రశ్నించటంతో పొంతన లేని సమాధానాలు చెబుతూ, వాగ్వివాదం కు దిగాడు. ఏమీ చేస్తారు సస్పెండ్ చేస్తారా చేసుకోండి. కోర్టుకు వెళ్తానని గొడవకు దిగాడు. దీంతో జిల్లా మార్కెటింగ్ అధికారి అగ్రహాం వ్యక్తం చేశారు. గతంలో పలు మార్లు హెచ్చరించినప్పటికీ మార్పు రావటం లేదని హెచ్చరించారు. విషయం ను సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో పాటు, మార్కెట్ కమిటి చైర్మన్ కు ఫోన్ ద్వారావివరించారు. డీయం 108 వాహానం కు సమాచారం అందించారు. ఈ మేరకు 108 సిబ్బంది మార్కెట్ కార్యాలయం కు వచ్చి వైద్య పరీక్షల కోసం ఖమ్మం తరలించారు. ఇటీవల కార్యాలయం లో సిబ్బంది ని కూడ దూషించినట్లు ఫిర్యాదులు ఉన్నట్లు తెలిసింది. ఈ విషయం పై మార్కెటింగ్ డీయం ఆలీం ను వివరణ కోరగా, మద్యం మత్తులో విధులకు హజరైన కార్యదర్శి పై తీరు పై ఉన్నతాధికారులకు తెలిపినట్లు పేర్కోన్నారు. ఫిర్యాదుల పై సమగ్ర విచారణ చేసి నివేదిక ను పంపనున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలుతీసుకుంటామని తెలిపారు.

# ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ పరభవనామ సంవత్సర శ్రీవారి వసంత నవరాత్రి బ్రహోత్సవాలు శనివారం జరిగిన చక్రస్నానం పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసిట్లు ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ప్రధానార్చకులు శ్రీనివాసశర్మ తెలిపారు. శనివారం స్వామి వారికి ప్రాతకాల అర్చనలు అనంతరం యజ్ఞశాలలో నిత్య అనుస్టానములు, హోమములు, మహా పూర్వాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి పుష్కరిణి యందు స్వామి వారి ప్రతినిధి అయిన చక్ర పెరుమాళ్ళ వారిని మేళతాళాములతో అర్చకులు తోడుకునిపోయి గంగా పూజలు నిర్వహించి చక్రస్నానం ఆచరించారు. ఈకార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త ఉప్పల విజయదేవశర్మ, పుష్కరిణి నిర్మాణ దాత గుదే వెంకటేశ్వరరావు దంపతులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కులదూషణ ఆరోపణలపై బుర్ర ప్రసాద్‌పై కేసు

**ప్రజాపక్షం/కూసుమంచి:** కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలో కులంపేరుతో దూషించిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన కొమ్ము వీరస్వామి ఫిర్యాదు మేరకు బుర్ర ప్రసాద్‌పై కేసు నమోదు చేసినట్లు కూసుమంచి ఎస్ఐ నాగరాజు తెలిపారు. బాధితుడి తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల గ్రామంలో ఓ రైతు ఇంటి వద్ద మాట్లాడుతుండగా బుర్ర ప్రసాద్ తనను కులం పేరుతో అవమానిస్తూ దూషించాడని ఆరోపించారు. ఈ ఘటనతో మనస్తాపానికి గురైన వీరస్వామి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ప్రాథమిక విచారణ అనంతరం బుర్ర ప్రసాద్‌పై సంబంధిత సెక్షన్లతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే బుర్ర ప్రసాద్‌పై ఇలాంటి ఆరోపణలతో రెండు దఫాలుగా ఫిర్యాదులు అందినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుడికి న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# షాపింగ్ కాంప్లెక్స్ గదుల వేలం పాట

**ప్రజాపక్షం/ తల్లాడ :** ఈ నెల 31వ తేదీన తల్లాడ మేజర్ పంచాయతీలోని షాపింగ్ కాంపెక్స్ గదుల వేలం పాట నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ సెక్రటరీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని షాపింగ్ కాంప్లెక్స్‌లోని 14గదులను పంచాయతీ పాలకవర్గ తీర్మానం ప్రకారం ఏప్రిల్ 1వ తేదీ నుండి 2027 మార్చి 31వ తేదీ వరకు గదుల నెలవారీ అద్దె వసూలుపై ఈ నెల 31వ తేదీన గ్రామసర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఎంపిడిఓ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాట పాడుకునే వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయం




**- సీతారామయ్య, రాజ్ కుమార్**
**- రుద్రంపూర్‌లో సేవ్ సింగరేణి బైక్ ర్యాలీ**
**- రేపు సింగరేణి ప్రధాన కార్యాలయం ముట్టడి, ధర్నా**



ప్రజాపక్షం/కొత్తగూడెం : కార్మిక సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని, పాలకులు సింగరేణి కార్మికులను బానిసలుగా చూస్తున్నారని, ఏఐటియూసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ గుర్తింపు యూనియన్ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ అన్నారు. సేవ్ సింగరేణి నినాదంతో గుర్తింపు యూనియన్ ఈ నెల 18న మంచిర్యాల జిల్లా బెల్లంపెల్లి ఏరియాలోని గోలేటి నుండి జాత నిర్వహిస్తోంది. ఈ జాత శనివారం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా రుద్రంపూర్ కార్మిక వాడల్లో పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎర్రజెండాలు, ఎర్రటోపీలతో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీతారామయ్య, రాజ్ కుమార్‌లు మాట్లాడారు. ముందుగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ మనుగడ సాగించాలంటే నూతన బొగ్గు బ్లాక్‌లను తక్షణమే ప్రారంభించాలన్నారు. కార్మికులపై పడుతున్న ఆదాయపు పన్ను భారాన్ని కోల్ ఇండియా తరహాలో సింగరేణి సంస్థ భరించాలన్నారు. లేదంటే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాతపద్ధతిలోనే మెడికల్ బోర్డు నిర్వహించాలని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చర్ కమిటీ ఒప్పందాలను అమలు చేయాలని, లేదంటే బలమైన పోరాటాలు సాగిస్తామన్నారు. శాసన సభలో సింగరేణి కార్మికుల గొంతుకగా నిలిచిన కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని, కార్మికుల పక్షాన ఆయన చేస్తున్న పోరాటం అభినందనీయం అన్నారు. మార్చి 30న కొత్తగూడెంలో జాతా ముగియ నుందని, ఈ ముగింపు కార్యక్రమానికి సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికులంతా తరలి వచ్చి కార్మిక హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ కార్మికుల చిరకాల వాంఛ అయిన సొంతింటి పథకాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ అన్‌ఫిట్ కార్మికుల డిపెండెంట్లకు, వివిధ కారణాలతో ఆగిపోయిన కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలని, ఎన్1 సర్క్యులర్‌ను రద్దు చేసి పాత విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరి వీరభద్రం, వైవి రావు, ముస్కే సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, గట్టయ్య, సందెబోయిన శ్రీనివాస్, నాగేశ్వరరావును, రాము, గుమ్మడి వీరయ్య, హీరాలాల్, ఎంఆర్‌కె ప్రసాద్, కమల్, మధుకృష్ణ, రాజేశ్వరరావు, సాంబమూర్తి పాల్గొన్నారు.

**రేపు సింగరేణి ప్రధాన కార్యాలయం ముట్టడి...**

కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సేవ్ సింగరేణి నినాదంలో భాగంగా ప్రారంభమైన జాతా రేపు సోమవారం ముగియనుండగా, సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని ఏఐటియూసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (గుర్తింపు సంఘం) నాయకులు,కార్మికులు ముట్టడించి ధర్నా చేయనున్నారు. కార్మిక సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేయనున్నారు. నేడు ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం లో బైక్ ర్యాలీ, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. 30వ తేదిన సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు జరిగే ముట్టడి, ధర్నా కార్యక్రమానికి సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఘనంగా పట్టాభిషేక వేడుకలు



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : శ్రీరాముని పట్టాభిషేక వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణం అనంతరం శనివారం ఖమ్మం నగరంలోని ఇందిరానగర్‌లో గల పర్ణశాల రామాలయంలో శ్రీరాముని పట్టాభిషేక వేడుకలను భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి పట్టాభిషేక తంతును నిర్వహించారు. పట్టాభిషేకాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. వేడుకల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. జై శ్రీరామ్ నినాదాలతో ఆలయ ప్రాంతం మార్మోగింది.

## పేదింటి సొంతింటి కల ప్రజాపాలనలోనే సాధ్యం



ప్రజాపక్షం/ మధిర : తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాపాలనలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదింటి సొంతింటి కల సాకారమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషర్, రామచంద్రపురం గ్రామ సర్పంచ్ మేదరమట్ల లీలావతి అన్నారు. రామచంద్రాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో వారు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించటం జరిగింది. ఈసందర్భంగా లబ్ధిదారులు జోవేనబోయిన వెంకటప్ప, అనూష మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క చొరవతో తమకు ఇందిమ్మఇల్లు మంజూరైనట్లు తెలిపారు. గత పది సంవత్సరాలు పాత ప్రభుత్వం గాలికి వదిలేసినప్పటికి ఇప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి మమ్మల్ని ఆదుకున్న సిఎం రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్‌రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ డైరక్టర్ అద్దంకి రవికుమార్, మేదరమెట్ల నర్సింహారావు, దేవరపు కృష్ణయ్య, సంపసాల రమేష్, దేవరపు జగదీష్, బొగ్గుల కృష్ణారెడ్డి, కోటా డేవిడ్, బట్టా గోపాలకృష్ణ, కాకర్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతశిఖరాలు అధిరోహించాలి



ప్రజాపక్షం/మధిర : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు. శనివారం మధిర పట్టణంలోని భరత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భరత్ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు చదవుతో పాటు వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు, అవేర్నెస్ ప్రొగ్రామ్స్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, విద్యాలత, మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, వైస్‌చైర్మన్ కోన ధనికుమార్, వార్డు సభ్యులు వేమిరెడ్డి లక్ష్మీ తులసి, నకిరికంటి రాజేశ్వరి, పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, డీన్ కె.రవీందర్‌రెడ్డి, ప్రైమరీ ప్రిన్సిపాల్ తాండ్ర ఉమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తులు అరెస్ట్

**వివరాలు వెల్లడించిన**
**సైబర్‌క్రైం డిఎస్‌పి సిహెచ్‌ఆర్‌వి ఫణీంధర్**



ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : ఆన్‌లైన్‌లో ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి మోసం చేసిన ఇద్దరు సైబర్ నేరగాళ్లను ఖమ్మం సైబర్ క్రైం పోలీసులు ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలో అరెస్ట్ చేసి శనివారం ఖమ్మం సైబర్ కోర్టులో హజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సైబర్‌క్రైం డిఎస్‌పి సిహెచ్‌ఆర్‌వి ఫణీంధర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం నగరానికి చెందిన ఒక వ్యాపారికి వాట్సప్‌లో పరిచయం అయిన వ్యక్తులు ఆన్‌లైన్‌లో ఎఫ్‌ఎక్స్ పిఆర్‌ఓ కంపెనీ ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే అధిక లభాలు వస్తాయని ఆశచూపి వాట్స్‌ప్‌కి ట్రేడింగ్‌లింక్‌లు పంపి వాటి ద్వారా సుమారు 2 కోట్ల రూపాయల వరకూ పెట్టుబడిపెట్టాలని కోరడంతో సదరు వ్యాపారీ అందులో పెట్టుబడి పెట్టాడు. తరవాత వారినుంచి స్పందనలేకపోవడంతో మోసపోయినట్లు గుర్తించి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు తొలుత 7లక్షలు నగదు బదిలీ చేసిన బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఆధారంగా సదరు సైబర్ నేరగాళ్లు పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన వారిగా గుర్తించి అక్కడి వెళ్లి వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో తణుకు పట్టణానికి చెందిన ఎండి సాదిక్, శ్యామ్‌బాబు ఉండగా వారిని శనివారం ఖమ్మం తరలించి స్థానిక సైబర్ కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. సైబర్‌కేటుగాళ్లను పట్టుకోవడంలో ప్రముఖ పాత్ర పోషించిన సైబర్ క్రైం డిఎస్‌పి సిహెచ్‌ఆర్‌వి ఫణీంధర్, సిఐ కొండపర్తి నరేష్, ఎస్సై రంజిత్‌కుమార్, కానిస్టేబుల్స్ వెంకటకృష్ణారావు, కిషన్‌రావు, సైబర్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం పోలీసు కమిషనర్ సునిల్‌దత్ ఈసందర్భంగా వారిని అభినందించారు.

## విద్యార్థుల నైపుణ్యత తెలుసుకునేందుకే ఇసిసిఇ డే



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ 12వ వార్డులో అంగన్‌వాడీ కేంద్రం నందు శనివారం జరిగిన ఈసిసిఈ డే కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు పాఠశాలలోని అలవాట్లు కార్యక్రమాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యార్థి పట్ల శ్రద్ధపై పలు విషయాలను తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమం అని , ఈ కార్యక్రమం ద్వారా ప్రతినెల విద్యార్థులకు ఏమి నేర్పారు, ఏ విధంగా నేర్చుకున్నారు. విద్యార్థుల్లో నైపుణ్యత ఏ విధంగా ఉంది అనేది ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, సుజాత, విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు.

### మామునూరు టూరిజం పనుల పరిశీలన

ప్రజాపక్షం/ఎర్రుపాలెం : మండల పరిధిలోని మామునూరు పేట చెరువు వద్ద తెలంగాణ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క చొరవతో మంజూరైన 4.86 కోట్లతో చేపట్టనున్న టూరిజం పనులను గ్రామ సర్పంచ్ షేక్. పెద్దబాబుసాహెబ్‌తో కలిసి పనులను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీపురం సర్పంచ్ తల్లపురెడ్డి నాగిరెడ్డి, యరమల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు అనుమోలు వెంకట్రావు, పాశం రవి, మారబత్తుల స్వామి, శేసిరెడ్డి గుజ్జుల వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజమార్గం

**- కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి అవకాశం**
**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ సంపత్**



ప్రజాపక్షం/ కొత్తగూడెం : కోర్టుల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ సువర్ణ అవకాశమని, రాజీ మార్గమే చక్కటి రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ సంపత్ అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలో లోక్ అదాలత్ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహనకార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇరు వర్గాలు పరస్పర అంగీకారంతో రాజీకి రావడం మంచిదని, ఇందు వల్ల సమయం, డబ్బు వృధా తగ్గడంతో పాటు ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారమైతే ఫీజు తిరిగి చెల్లిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రాజీపడిన కేసుల్లో కక్షి దారులకు అవార్డులు అందజేసారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్ సరిత, జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం రాజేందర్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కిరణ్ కుమార్, మెజిస్ట్రేట్స్ సుచరిత, బత్తుల రవికుమార్, వినయ్ కుమార్, సాయి శ్రీ, సీనియర్ జూనియర్ న్యావవాదులు, పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల పరిశీలన



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల వసతులనుఆహారం ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన మెనూ ప్రకారం భోజనం వసతులు పూర్తిస్థాయిలో వారికి కల్పిస్తున్నారా, భోజనాలు నాణ్యతతోనే చేయిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై కూడా పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని అన్నారు. అనంతరం విద్యార్థుల వివరాలకు సంబంధించిన రికార్డులను డాక్టర్ కాపా చంద్రకళ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుశీల, జిల్లా కాంగ్రెస్ మెడికల్ అండ్ హెల్త్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.